

# విజయలక్ష్మి మురళీధర్

ఆప్తురాలూ స్నేహితురాలిగా మసిలిన ఆవిడని మరవలేకపోతున్నానే ఆయన మాత్రం ఎలా మరిచిపోయి మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నాడో చూసారా! "నిజానికి మావారు వేరేవాళ్ళు అంటూ తీసిపారేయడం ఏ మాత్రం నచ్చలేదు

అన్యమనస్కంగా వున్న నన్ను మళ్ళీ పలకరించారు మావారు సుమతీ అంటూ. నాకాయనవైపు చూడాలనిపించలేదు

మనస్ఫూర్తిగా అంటున్నట్లు లేదు మరి నాలో అనుమానం ఎక్కువేమో, అందుకే ఆయన ఏం మాట్లాడినా మాటవరసకంటారే మోననిపిస్తుంది.

"అయినా అసలు మళ్ళీ పెళ్ళి ఎందుకు చేసుకోవాలండీ?"

"ఏదో తోడుకోసం, పిల్లలకోసం చేసుకుందామనుకుంటారు." వినిపించీ వినిపించనట్లు అన్నారామాటలు.

"ఛీ సిగ్గులేదూ! ఆ మాటలనడానికి తోడేమిటండీ నామొహం. నలభై అయిదేళ్ళ మనిషికి తోడుకావాలా! ఏం ఎదిగిన పిల్లలున్నారు వారే తోడుకదా! పిల్లలకోసం బతకచ్చుగా"

"అయినా వేరేవాళ్ళ సంగతి మనకెందుకు!"

"ఎవరండీ వేరేవాళ్ళు? జ్యోతిగారు నాకు అక్కయ్యలాటివారు వాళ్ళూ మనమూ ఎదురుబదురు ఇళ్ళలో పదేళ్ళుగా వుంటున్నాము నాకు

"భార్య పోయాక చేసుకుంటున్నాడని అను కుంటున్నావే కానీ. భార్యలు బతికుండగానే పరాయి స్త్రీలతో కులికేవారిని ఏమంటావు?

చటుక్కున ఆయనవైపు చూశాను ఎందుకో ఆయన నవ్వాడు. నా మనసులోని బాధనీ అర్థం చేసుకున్నాడనిపించింది.

నిజానికి నేనంతగా బాధపడటానికి కారణం లేకపోలేదు.

మావారు సర్వీసులో అడుగు పెట్టడంతోనే మా పెళ్ళి అయింది. పెళ్ళి అవ్వడంతో ఈ నగరంలో అయోమయ స్థితిలో కాపురం మొదలెట్టిన మాకు చేదోడు వాదోడుగా నిలిచారు జ్యోతిగారు కొత్తగా పెళ్ళయిన నాకు మా అమ్మని మరపించేంత ఆత్మీయతని చూపించారు ఇరుగు పొరుగులెప్పుడూ స్వార్థపరులై వుంటారన్న నా నమ్మకాన్ని పూర్తిగా మార్చేసిందావిడ

నా యింటి పనులన్నీ అయి మావారు ఆఫీసునుంచి తిరిగొచ్చేదాకా నా కాలక్షేపం వారింట్లోనే. మాట్లకోసం మేము వారింట్లో తరచూ భోజనాలు చేస్తూండేవారం

నా పురుళ్ళయాక నేను తడుముకోవలసిన అవసరం లేకుండా ప్రతి చిన్నపనిలోనూ సహాయం చేస్తూండేదావిడ వీరి పిల్లలూ నా పిళ్ళ ఎదుటే ఎదిగారు మేము ఒకళ్ళకొకళ్ళకు చేయూత నిచ్చుకుంటూ స్వంత అక్కచెల్లెళ్ళ కంటే ఎక్కువగా మసిలేవారం.

ఆమె కేవలం స్నేహశీలి మాత్రమే కాదు వారి ఇంటికి ఆమె దేవత. అనుకూలవతి అయిన భార్య దొరకడం ఆ రామారావు ఏనాడో చేసుకున్న పుణ్యం ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ వుండేదావిడ తన పిల్లలతో సమానంగా ఆమె భర్తకికూడా ఆమె సంరక్షకురాలు ఆయన ఆమెలేనిదే ఏపనీ చేసేవాడు కాదు ఆమెని చూడందే వుండగలిగే వాడు కాదు ఆమె ఏనాడూ భర్తకి ఎదురు చెప్పడం కానీ ఎవరినీ పల్లెత్తు మాటనడం కానీ నేను చూడలేదు.

ఒక్కోసారి నాకు అనుమానం వచ్చేది. నాకు ఏదైనా నచ్చకపోతే వెంటనే మావారితో వాదన మొదలెడతానే. ఈవిడ ఎలా మేనేజ్ చేస్తోందీ లేక ఈమెకి వ్యక్తిత్వం అనేది లేదా అని.

అమాటే ఒకసారి అడిగేసిన నాకు ఆమె సమాధానం.

"ఇప్పుడు నా వ్యక్తిత్వానికొచ్చిన లోపం ఏమిటి? చూస్తూనే వున్నావుగా నా ప్రమేయం లేనిదే ఏపనీ జరగదీ ఇంట్లో.

నా సహాయం లేనిదే ఎవరూ పనులు చేసుకోలేరు. నేనులేకపోతే వీరేమైపోతారోనని భయం వేస్తుంది. ఇంతటి విలువ మన ఆడవారికి వరం కాదంటావా?" అలా ఆ సంసారానికి అంకితం అయిందావిడ

విధివైపరీత్యం కాకపోతే ఒకరోజు విపరీతమైన కడుపునొప్పి వచ్చిందావిడకి. హాస్పిటల్లో చేర్పించాం నేను లేకపోతే అన్న తన మాటల్ని నిజం చేస్తూ మన్నాడు ఆపరేషన్ టేబిల్ మీదే ప్రాణాల్ని విడిచిందావిడ

పిల్లలని పట్టుకోవడం నాకు సాధ్యం కాలేదు రామారావుని సముదాయించడం మావారికి చాతకాలేదు

చుట్టాలందరూ దిగి సందడి ఎక్కువ కావడంతో పిల్లలు ముగ్గురూ సర్దుకున్నారు. రామారావు భార్యాశోకం మీద పడి చంటిపిల్లాడిలా ఏడుస్తున్న దృశ్యం ఇంకా నా కళ్ళముందే. తిరుగుతోంది ఆవిడ పోయి నెల కూడా కాలేదు. అదే రామారావు మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నాడన్న వార్త విన్న నేను చలించిపోయాను



నయం

"ఏరా బాబూ! కుక్క నిజంగా విశ్వాస పాత్రమైన జంతువేనా?" అడిగారు మాస్టారు.

"అవునండీ...." అన్నాడు బాలు.

"ఎలా చెప్పగలవ్?" అడిగారు మాస్టారు.

"మా అమ్మకు కోపంవస్తే నాన్నతో మీకంటే టామీ నయం .... అంటూ వుంటుంది" అన్నాడు బాలు.

—టి. ఎమ్. కె. (గూడూరు)

ఆడదాని ప్రేమకి ఏమాత్రం విలువనివ్వని మగవాడి చర్యల గురించి ఎప్పుడు విన్నా నేను మనిషిగా మిగలను నాలో ఆవేశం రగులుతుంది అదే జాతికి చెందిన మా వారి మీద గూడ రవ్వంత ద్వేషం చూపిస్తాను ఆడవాళ్ళని ఎందుకు అర్థం చేసుకోరూ అని ఎలుగెత్తి అరవాలనిపిస్తుంది. దాని పర్యవసానమే నా చిరాకు

సాయంత్రం మా వారితో పడ్డ ఘర్షణ ఇంకా గుర్తుంది. అందుకే ఇటువైపుకి తిరిగి పడుకున్నాను

కాస్సేపయాక చల్లగా నామీద చెయ్యి వేసారు మావారు మండుతున్న నా హృదయం మీద పన్నీటి జల్లు కురిపిసట్టయింది. కానీ ఎంత విచిత్రం? ఈనాడు నామీద చేయివేసారు. రేపు నేను చచ్చాక వేరే పెళ్ళి చేసుకుని దాని


# ఆహార వైద్యము

మన రోగాలను నయం చేసుకోవటానికి కావలసిన మందులన్నీ మనంతినే పండ్లు, దుంపలు, కాయలు, కూరగాయల్లో సహజంగా ఉన్నాయి. ఈవైద్యం సుఖంగా ఉంటుంది. కీడు చేయదు. ఖర్చుతక్కువ. "ఆహారవైద్యము" అనేయీతెలుగు పుస్తకములో ప్రఖ్యాత ప్రకృతివైద్యులు కృషిచేసి ఏరోగానికేమి తినాలో కనుగొనితెల్పిన వివరాలన్నీ ఉన్నాయి. ఇదిచదివి రుచిగల పదార్థాలుతింటూ మీకొచ్చే జబ్బులను, స్వయంగా, నెమ్మదిగా, నమ్మకంగా నయంచేసుకోవచ్చును. వెల రూ. 12. పోష్టుఖర్చులదనం. దేశసేవ ప్రచురణాలు, 5/3 ఆర్‌టి, పంజాగుట్టకాలని, హైదరాబాదు-4 కు ఉత్తరం వ్రాసి మీఉపయోగానికిగాను ఈపుస్తకాన్ని వి. పి. పోష్టుద్వారా పొందండి.



ముందు ?

సినిమా చూసి వచ్చాడు చంద్రం.

"ఆ సినిమాలో ముందు ఏమవుతుం దిరా?" కుతూహలంగా అడిగాడు సూర్యం.

"కర్టెన్ పైకి వెళుతుంది" అన్నాడు చంద్రం.

—ఎమ్. పురుషోత్తం (హైద్రాబాద్)

మీద కూడా చేయి వేయగలరు. ఆయినా మగవాడే కదా! అది తలుచుకోగానే నా కళ్ళలోంచి రెండు నీటిబొట్లు రాలాయి ఆ కన్నీటి బొట్లలోని ఆవేదన ఆయనకేం తెలుస్తుంది. ఆయనే సర్వస్వం అనుకున్న నేను ఆయన రెండో పెళ్ళి చేసుకోవడం భరించగలనా? అలాగే జ్యోతిగారి ఆత్మ ఇంకా ఇక్కడే తచ్చాడుతూ తన అనురాగం పంచి ఇచ్చిన భర్త అంత తొందరగా తనని మరచి వేరే దానితో కులకబోవడం సహించ గలదా? అటువంటి విశ్వాసఘాతకుడిని క్షమించగలదా? చచ్చి స్వర్గానవున్న జ్యోతిగా రినే తలుచుకుంటూ పడుకున్నాను

"కోపం పోలేదా?" మెదుగా మావా రాజీకి రావడానికి ప్రయత్నించడం నాకెప్పుడూ నచ్చుతుంది

"సుమతీ నిన్ను వదలి నేను వేరే పెళ్ళి చేసుకున్ననాడు నువ్వు బాధ పడితే అర్థం వుంది ఊరికే మనసెందుకు పాడుచేసు కుంటావు? నన్ను తన వైపుకి తిప్పుకుంటూ అన్నారు

"ఓహో నేను బతికుండగా కూడా చేసుకో గలరన్న మాట ఇంకో పెళ్ళి" పరుషంగా అన్నాను.

నామీద వున్న ఆయన చెయ్యి ఆటో మేటిక్ గా వెనక్కి వెళ్ళింది. అంటే ఆయనకి కోపం వచ్చిందన్నమాట

"మీరే చెప్పండి! ఆ రామారావు ఇలా చేయడం మంచిదా?" మంచిది కాదు అని అనేదాకా నా ఉద్వేగం చల్లారేదు అన్న సూచన కూడా వుంది నా కంఠంలోనూ ప్రశ్నలోనూ.

"జ్యోతిగారంటే నాకు మాత్రం గౌరవం లేదంటావా? పైగా ఆయన చేస్తున్న పని నాకు మాత్రం సమ్మతమేనని ఎలా అను కుంటున్నావు" నాకు సపోర్టు ఇస్తూ ఆయన హాట్లాడితున్నా. మాటలు కొంచెం కటువుగా వచ్చాయి. అప్పు ఇప్పటికయినా ఒప్పుకున్నారు. అందుకే నిజం ఒప్పుకునే ఆయన్ని అమితంగా ప్రేమించడానికి ఎప్పుడూ జంకను

"కానీ ఒక ప్రశ్న అడుగుతాను జవాబు చెప్పు" అదే ధోరణిలో అన్నారు.

నా కెందుకో అనుమానం కలిగింది అప్పుడే.

"ఏమిటి?" అడిగాను.

"మీ ఫ్రెండు శైలజ మొగుడు బతికుండగానే రెండో పెళ్ళి చేసుకుంది అది మంచేనా?"

అంతే అర్థమయిపోయింది నాకు. నా అరికాలిమంట నెత్తికెక్కింది.

"అసలు మనం మనుషులం కాబట్టి ఏది మంచి ఏది చెడూ, ఏది సబబూ అని ఆలో చించే విచక్షణా జ్ఞానం వుండలి శైలజ రెండో పెళ్ళి ఎందుకు చేసుకుందో మీకు తెలి యదా?" దిండును విసిరేసాను ఆయన మీదకి.

గుడేసుకుని చూసారే కానీ సమాధానం చెప్పలేదాయన అవును ఏం చెబుతారు? శైలజ మొగుడు తాగుబోతు తిరుగుబోతు. పెళ్ళాన్ని కొట్టేవాడు. చదువుకున్నాడు ఏం లాభం? జంతువుకన్నా హీనం. అలాంటి పశువుతో ఏ ఆడదీ కాపురం చేయాల్సిన అవసరం లేదు అటువంటి వెధవలతో కాపురంచేసే ఆడ వాళ్ళంటే నా కసహ్యం శైలజ కేసు గురించి ఆయనకి పూర్తిగా తెలుసు ఆ అమ్మాయికి ఇంకో పెళ్ళి జరిపించినవారిలో ముఖ్యులం మేమిద్దరమే. అయినా ఇప్పుడెలా అడుగు తున్నారో? ఛీ! ఛీ! ఈ మగవాళ్ళందంతా హిపోక్రసీ. మనసులో ఒకటీ చేసేదొకటీ

ఆయన నన్ను ఉడికించడానికి అలా అడి గారో లేదో కానీ నాకుమాత్రం ఒంటికి కారం రాసుకున్నట్టే అవుతోంది.

"అయినా శైలజకాపురానికీ, జ్యోతిగారి కాపురానికీ తేడా వుండేది కాదా! రామారావు రెండో పెళ్ళికీ శైలజ రెండో పెళ్ళికి మీకు పోలిక కనిపిస్తోందా? నేను అడిగిన దానికి సమాధానం ఆయన దగ్గిర లేదని మా ఇద్దరికి తెలుసు

అయినా మావారు శైలజగురించి అనవసర ప్రసంగం తేవడం, అనవసరంగా అరుమెంటు పెట్టుకోవడం నాకేమాత్రం నచ్చలేదు.

"నేను ఎవడితో నయినా లేచి పోయి నప్పుడు మీరూ చేసుకోండి ఇంకో పెళ్ళి, ఒప్పు కుంటాను. అంతేకానీ అన్యోన్యంగా ఉన్న దంపతుల్లో ఏ ఒక్కరో తమ గతాన్ని మరిచి మళ్ళీ పెళ్ళిచేసుకోవడం మాత్రం నేను సహించలేను నేనెప్పుడూ అంతే. ఆవేశం, ఉద్రేకం పట్టలేనప్పుడు నానోటినుంచి ఎలాటి మాటలు వస్తాయో నాకే తెలియదు ఆఖరి మాటలంటున్నప్పుడు నా కంఠం గాద్గదికంగా మారింది.

నాలో రగిలే జ్వాలల్ని చల్లార్చే ప్రయత్నం మావారు ఆ క్షణంలో చేయటం లేదని తేలి పోయింది అందుకే ఒంటరిగావుండేనే మన శ్శాంతి అని మంచంమీద నుంచి లేచి వేరే గదిలోకి వెళ్ళిపోయాను దేశంలో ఏ మూల

గుర్తులు! VVSMURTY



ఇలాటివి జరిగినా నాలోని ఆడమనసూ ఆయన మగబుద్ధీ ఎప్పుడూ ఢీ కొట్టుకుంటూనే వుంటాయి

మేమిద్దరం మళ్ళీ ఎలాగూ రాటీకి వస్తాం కానీ కనీసం రెండు రోజులు పడుతుంది.

ఆ రెండు రోజులూ అయిపోగానే హఠాత్తుగా రామారావు మా ఇంట్లో అడుగు పెట్టాడు నేను ఒక్కర్తినే వున్నానప్పుడు.

అతడిని చూసేసరికి నాకే అసహ్యం వేసిందో, నాతో మాట్లాడటానికి ఆయనే జంకుతున్నాడో. మొత్తానికి ఇంతకుముందులా కాకుండా కొంచెం ఇబ్బందిగానే వున్నాం ఇద్దరమూ

"కూర్చోండి" నేను మర్యాద చేయడం నాకే ఎబ్బెట్టుగా అనిపించింది

"ఏమీలేదు వచ్చేవారం తిరుపతిలో పెళ్ళి అనుకుంటున్నారు మీలాంటి ఆపులుకూడా వస్తే బావుంటుంది" నాకు తెలిసిన విషయమే అయినా కడుపులో దేవినట్టయింది

ఎందుకో నాలో ప్రతీకారవాంఛ చెలరేగింది. అతన్ని దెబ్బతీయాలని వుంది. నా అసహ్యాన్ని వెలిబుచ్చాలని వుంది కానీ ఎలా? అది అతని అంతరంగిక విషయం. నేను ఎలా కల్పించుకోను అది సభ్యత ఎలా అవుతుంది? అతను వెళ్ళిపోతాడింక అవకాశం చేజారిపోతుంది రెండో పెళ్ళిళ్ళ వాళ్ళ గురించి ఎన్ని 'పాట్లు' విన్నది. ఉడుక్కుంది కానీ ఈయన బాగా తెలిసున్నవాడు కనీసం ఒక్కడినయినా దెబ్బతీయకపోతే ఎలా?

అందుకే నాకు చాతనయినట్లుగా

"ఆహా అలాగా? మీ అమ్మాయి పెళ్ళా?" అమాయకంగా అడిగాను ఓరగా రామారావు రియాక్షన్ చూస్తూ. కత్తి వేటుకి నెత్తురు చుక్క లేదు అతనిముఖంలో.

అదేమిటండీ అలా ఆశ్చర్యపోతారు? మన పద్మకీ పద్నాలుగేళ్ళు కదా చేసేస్తున్నాననుకున్నాను కొంప తీసి మీదా ఏమిటీ?" ఏమీ తెలియనిదానిలా వీలయిన చోట పదాల్ని ఒత్తి పలుకుతూ అన్నాను

అతను తల వూపాడో లేదో కానీ మళ్ళీ అవకాశం దొరకదని నాదాడిని కొనసాగించాను.

"ఈ వయసులో మీకు పెళ్ళేమిటండీ?"

కొంచెం ఇబ్బందిగా ఫీలయినా "ఏంచేయమంటారండీ అందరూ బలవంతం చేసేస్తున్నారు".

అందరూ బలవంతం చేయడానికి మీరేం చంటి పాపాయిలు కాదుగా వద్దని చెప్పలేకపోయారా? అయినా జ్యోతిగారిని అలా ఎలా మరిచిపోయారు?"

"మరిచిపోవడమేమిటండీ. లైఫ్ సైజు ఫోటో ఒకటి హాల్లో పెట్టించాను" ఈ జవాబుకి మాత్రం ఒళ్ళు మండటంతో బాటూ చిన్న నవ్వు కూడా వచ్చింది నాకు

"పిల్లలగురించి ఒక్కసారి ఆలోచించలేకపోయారా" అతడు పౌరుషం తెచ్చుకోకుండా నా ప్రశ్నలకి సమాధానాలిస్తూ పోవడం




**టైప్**

కూర్మారావుని ఇంటర్వ్యూ చెయ్యడం అయిపోయింది.


"ఒక్క ప్రశ్న: మీకు టైపు చెయ్యడం వచ్చా?"

"ఒకసారి చూపిస్తే వస్తుందండి" అన్నాడు కూర్మారావు.

"అంత తేలిగ్గా ఎలా వస్తుంది?"

"నేను హార్మోనియం వాయిస్తా" చెప్పాడు కూర్మారావు.

—బి. శాయి (బాపట్ల)



**తలకాయ ?**

ఆఫీసర్‌కి గుమస్తా గుర్నాధం మీద కోపం వచ్చింది.

"అసలు నీకు తలకాయుందా ?" అన్నాడు.

"అయ్యో ! మీ కళ్ళు కనిపించడం మానేశాయాసార్ !" అన్నాడు గుర్నాధం వినయంగా.

—ఎ. విక్రమసేనరావు (కరీంనగర్)

అదోరకం నిరాదాని రేకెత్తించింది నాలో.

"నేను పెళ్ళి చేసుకుంటున్నది వాళ్ళకో తోడు కల్పించాలనే" అడి మంచి పాయింటు అని అతనికే నమ్మకం బాగా కుదిరినట్లుంది.

"ఆదేమిటండీ. పద్మకి పద్నాలుగూ, మిగతా మొగపిల్లలిద్దరికీ పన్నెండు పదేళ్ళు వాళ్ళని పెంచడానికి ఇంకో తోడుకావాలా? ఉట్టి వంటకీ, పిల్లలవీ చూసుకోడానికీ అయితే ఏవంట మనిషినో ఆయానో పెట్టుకోవచ్చుగా. ఈ పాపాయిల్ని చూసుకోవడానికి?" నాలోని వ్యంగ్యాన్ని గమనించాడో లేదోమరి

"అదీ అనుకున్నానండీ కానీ లోకమంతా చూసారూ మంచిది కాదు. పరాయి ఆడదాన్ని పనికి ఇంట్లో పెట్టుకున్నానంటే ఏదో ఒకటి అనక మానరు" సీరియస్‌గా అన్నాడు

ఇప్పుడుచేస్తున్న పని ఏదో గొప్పదయినటు ఎలా చెబుతున్నాడో సిగ్గులేకుండా ఆ మనిషిచ్చే జవాబులు వింటుంటే జుగుప్స కలిగిందినాలో.

"అంటే పడుమదాన్నే పెట్టుకోమని ఎవరు అన్నాడండీ, మన ఊళ్ళలో లేక కుటుంబాల్లో ఎంతోమంది దిక్కులేని ముసలాళ్ళు వుంటారు అలాటి వారిని తెచ్చుకుని ఆదరిస్తే వారికి ఆధారమూ కలిగించినట్లవుతుంది"

బహుశ ఇంకోదెవరయినా అయితే నా ప్రశ్నలకి ఇలా సమాధానాలిచ్చి వుండక పోవచ్చును ఇతడితో నాకు ఇంతకు ముందున్న చనువు మూలానే ఇతత ఓపిగ్గా జవాబులిస్తున్నాడు పాపం

కానీ వాడికేం తెలుసు అతనిమీద నాలో ఎంత ద్వేషం పేరుకుపోయి వుందో.

ఇంతకుముందెప్పుడూ వాడికి నచ్చిన జీడిపప్పు ఉప్మాతో సత్కరించేదానివి మంచి వాడనుకుని. జ్యోతిగారు పక్కన లేకపోవడంతో అసలు స్వరూపం బయటపడి ఎంత అల్పుడిగా కనిపిస్తున్నాడు పచ్చి మంచి నీళ్ళు కూడా ఇవ్వబుద్ధి కావటం లేదు.

నామాట తీరు చూసి ఏదో అనుమానం కలిగుంటుంది అందుకే కాస్త అసహనంగా కదిలి

"చెప్పాకదండీ అందరూ బలవంతం చేసారు. తప్పించుకోలేక పోయానని" కొంచెం కంఠం హెచ్చింది.

బోడి ఉక్రోషం వీడూనూ, వెధవ. నాకూ ఇంక ఊరుకోబుద్ధికాలేదు

"షటప్. బలవంతంచేయడమేమిటి? నీకో వ్యక్తిత్వం అంటూ లేదా ఇతరులు ఏదిచెబితే అది చేసేయడమే అసలు నీలోనే ఆ కోరిక వుంది ఎదిగిన పిలలున్నారు. తమ తండ్రి ఇంకోదానితో కులుకుతూంటే మానసికంగా ఎలా నలిగిపోతారో ఆలోచించావా? పోయిన ఆ దేవత స్థానం ఇంకొత్తికి ఇవ్వడానికి నీకు మనసెలా ఒప్పింది నీలోని కామదాహం తీర్చుకోవడానికి ఇంకొత్తి కావాలి సిగ్గులేకుండా పిలల కోసం, తోడుకోసం, అందరూ బలవంతం చేశారన్న వెధవ సాకులు ఎందుకు?........."

"మీరు అన్యాయంగా అన్నిమాటలంటున్నారు" ఠక్కున లేచాడు అబ్బో పౌరుషం బానేవుంది.

"ఉన్నమాట అంటున్నాను"


"ఆఫ్‌కోర్స్ నాట్. యు ఆర్ మిస్టేకెన్" మళ్ళీ అరిచాడు.

"ఆఫ్‌కోర్స్ ఐఏమ్ కరెక్ట్" ఇంకా గట్టిగా అరిచాను ఇప్పుడు పూర్తిగా ఎదుర్కొనే అవకాశం దొరికింది

"మీ ఉద్దేశ్యంలో నేను సెక్స్‌కి ప్రాముఖ్యతనిస్తాననికదూ?

"నిజంకూడా అదే పెళ్ళికి వేరే అర్థం ఏమీ లేదా? ఒక్క కోరికలు తీర్చుకోవడం తప్పితే. పెళ్ళినుంచి పుట్టే అనురాగాలకీ మమకారాలకీ ఏం విలువనిస్తున్నావయ్యా నోరెటుకు అరుస్తున్నావు కానీ ఇప్పుడు నీ రెండో పెళ్ళికి అవసరం ఏముంది? కూతురు పెళ్ళి చేసావంటే మనవలు కూడా పుట్టే వయసు నీది కన్నతల్లిని పోగొట్టుకుని కుమిలిపోతున్న పిలలని చేరదీసి వారి తల్లిని మైమరపించేట్లు చేసేది పోయి. సిగ్గు లేకుండా కుర్రాడిలా మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నాడు పెళ్ళి తవివితీరా తిట్టేసాను.

ఈ మాటలన్నీ అంటున్నప్పుడు పరాయి మగవాడితో అన్ని మాటలాడటం, సెక్సు గురించికూడా ప్రస్తావన తేవటం సమంజసమా, ఇతరుల వ్యక్తిగత విషయాల్లో జోక్యం కలి



గించుకోవడం సభ్యతా అన్న ఆలోచనలన్నిటినీ కావాలనే పక్కకునెట్టాను మరి నాలోని ఆడ మనసుయొక్క ఆ క్రందనని ఇంకొకరికి వినిపించేట్లు చేయడమెలా?

ముఖం కిందగడ్డలా చేసేసుకుని వెళ్ళడానికి ఉపక్రమిస్తూ "నా పెళ్ళి ఉద్దేశ్యం సెక్స్ కోసం అన్నది కేవలం మీ అపోహ. అసలు సంగతి మీకే తరువాత తెలుస్తుంది." గబగబా వెళ్ళిపోయాడు.

వెధవ, తెలుస్తుందిట తెలుస్తుంది రెండో పెళ్ళి చేసుకోమని సలహాలిచ్చి బలవంతం చేసేవారే కాకుండా నిరసించేవారూ వుంటారని ఇప్పటికి తెలిసొంటుంది

ఎలా ఆ రామారావుని ఢీకొన్నానో మళ్ళీ ఒకసారి తలుచుకుని గర్వంగా తల ఎగరేసుకుందామనుకుంటున్న సమయంలో మావారు గడపలో అడుగుపెట్టారు. ఎందుకో నాలో దిగులు మొదలయింది.

నే చేసినది వెధవ పనేమోనన్న అనుమానం మావారి ముఖం చూడగానే కలిగి కొంచెం భయంవేసింది అదేమిటో మావారిలో వున్న ఆ మహత్తుకి అప్పుడప్పుడూ ఆశ్చర్యపోతుంటాను అయినా నేచేసిన ఘనకార్యాన్ని తూచతప్పకుండా మావారికి చెప్పేసాను నేనిలాంటిపనులేవైనా ఘనకార్యాలనుకుని ఆయనకి చెప్పినప్పుడు నువ్విలా చేయకుండా వుండవలసింది సుమతీ అన్న ఒక వాక్యాన్ని పలికి నా మూడ్‌ని తెగపాడు చేస్తారు నా అదృష్టం బాగుంది. అలాకాకుండా అంతావిని మేధావిలా ఒక చిరునవ్వు మాత్రం చిందించారు తికమక పడ్డాను

జ్యోతిగారు పోయాక పిల్లన్ని పరామర్శించడానికీ, ధైర్యం చెప్పడానికీ వెడుతూండేవాన్ని ఆ రామారావు మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నాడన్న వార్త విన్న తరవాతనుంచీ ఆగడప తొక్కలేదు పిల్లలే వచ్చి నన్ను కలుస్తుండేవారు మిగతా విషయాలు మా పిల్లలద్వారా తెలిసేవి

ఆరోజు మటుకు వెళ్ళాల్సి వచ్చింది పద్మకి సుస్తీగా వుందని తెలిసి పది రోజులయింది ఆ పిల్లని చూడకుండా వుండలేకపోయాను.

ఇష్టం లేకపోయినా ఆ ఇంట్లో అడుగుపెట్టాను. ఎదురుగా చిరునవ్వులు చిందిస్తూ జ్యోతిగారి ఫొటో ఒక్కసారిగా గుండెలు దుఃఖంతో మెలికలు తిరిగాయి

జ్యోతిగారి ఫొటోనే చూస్తున్న నేను అక్కడే కూర్చునున్న ఒక పడుచావిడని గమనించనేలేదు మా ఇద్దరి కళ్ళూ కలిసాయి. ఆమె అందంగానే వుంది. జ్యోతిగారి స్థానాన్ని ఆక్రమించిన ఆ మనిషిని ఎక్కువ సేపు చూడాలనిపించలేదు పద్మకోసం వెతికాయి నా కళ్ళు నీరసంగా లోపలినుంచి వచ్చింది పద్మ పక్కనే కూర్చోబెట్టుకున్నాను ఆ కొత్త ఆవిడవైపు దృష్టి పోనీయకుండా జాగ్రత్తపడుతూ పద్మతోనే మాట్లాడసాగాను

మధ్యలో పద్మ "ఆంటీ మా పిన్ని" ఆవిడని పరిచయం చేసింది. కానీ వెంటనే కళ్ళు దించుకున్న పద్మ మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న నాకడుపు తరుక్కుపోయింది తల్లిపోయి నాలుగు నెలలే అయింది అప్పుడే తమ తల్లి స్థానాన్ని ఇంకొకరు ఆక్రమించడం ఏ ఓడ్డలు సహించగలరు?



## ఇద్దరు

ఓ నరమాంస భక్షకుడు మరో నరమాంస భక్షకుడి ఇంట్లోవున్న క్రొత్త ఫ్రిజిడేర్‌ని చూశాడు.

"ఏముంది దాంట్లో ?" అడిగాడు.

"ఇద్దరు, దీన్ని మోసుకొచ్చిన వాళ్ళు...." చెప్పాడు రెండోవాడు.

—కిషన (హైద్రాబాద్)

"కాఫీ పెడతానాంటీ" లేవబోయింది పద్మ.

"నువ్వుండు పద్మా నేపెడతాను కాఫీ" అబ్బ మహాతల్లిలో ఇప్పటికి కదలిక వచ్చింది

"ఫరవాలేదు పిన్నీ నువ్వుకూర్చో" అలాగే లోపలకి వెళ్ళిపోయింది పద్మ. పద్మ వెనకాలే వంటింట్లోకి వెడదామని లేస్తున్న నేను నిశ్చేష్టురాలినయాను. అవిడ సోఫా పక్కనే పెట్టివున్న క్రచ్చెస్ (చేతికర్రలు)ని చంకల కింద అమరుకుంటోంది.

తనూ వంటింటివైపు వెళుతూ "చూడండీ కుంటిదాన్నీ అనాథనీ అయిన నాకు ఆయన స్థానం కలిగించింది ఈ పిల్లలకి తోడుగా వుండడానికి కుంటిదాన్నయినా ఇంటి పనులన్నీ చేయగలనని చెబుతున్నా వినకుండా నన్ను కూర్చోబెట్టి సేవలు చేస్తానంటుందీ పద్మ. మీరైనా నచ్చచెప్పండీ ఆ అమ్మాయికి" దుఃఖం గరగర లాడింది ఆమె కంఠంలో

ఏం చెబుతాను కళ్ళు విప్పార్చి అలాగే చూస్తుండి పోయాను ఆవిడవైపు మరి మాట్లాడకుండా బయటికి వచ్చేసాను

నా మెదడు పనిచేయడం మానేసింది. అయినా నా పరిస్థితిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తూ ఇంటివైపు నడిచాను

కనుముక్కు తీరు అన్నీ బాగుండి వయసు ముదిరి పోయినా పెళ్ళిళ్ళు కాక కలలతోనే కుమిలిపోతూ వుండే ఎంతో మంది ఆడపిల్లలు తనకు తెలుసు అలాటిది కలలుకూడా కనే అర్హత లేని ఆమెకు గృహిణి అవగలిగే అవకాశం కల్పించిన రామారావు ఇంకా నీచుడా?

మౌనంగా అడుగుపెట్టిన నేను మావారు నా వైపు జాలిగా చూడటం భరించలేకపోయాను నా నమ్మకాలూ, సిద్ధాంతాలు తారుమారయే సంఘటనలు జరిగినప్పుడు మౌనంగా వుండటానే కోరుకుంటానునేను ✱

## తెల్లదనం

